జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం, జూన్ 2, 2024 | పేజీలు : 06



## 3వ తేదీ నుంచి పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు

### అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

రాజన్న సిరిసిల్ల, జూన్ 1, (ప్రజా జ్యోతి): ఈ నెల 3వ తేదీ నుంచి పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్లో శనివారం

మిగతా 2లో..



# సమృద్ధిగా విత్తనాలు

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అవసరానికి మించి 50 శాతం అదనంగా ఉన్న విత్తనాల స్టాక్
- నకిలీ విత్తనాల విక్రయాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు
- బి.జి-3 పత్తి విత్తనాలను నిషేధించిన ప్రభుత్వం
- రైతులు లైసెన్సుడ్ డీలర్ల వద్ద నుంచి రశీదు పొంది విత్తనాలను కొనుగోలు చేయాలి
- విత్తనాలు లభ్యతపై రైతులకు సందేహాలు ఉంటే కాల్ సెంటర్ నెంబర్ 9573951060 కు ఫోన్ చేయాలి
- విత్తనాల స్టాక్ పై ఉన్న అపోహలను తొలగిస్తూ మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్ – 01: రాబోయే వానాకాలం పంట సీజన్ కు మన జిల్లాలో సమృద్ధిగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, అన్ని రకాల పంటలకు సంబంధించి విత్తనాల స్టాక్ డీలర్ల వద్ద ఉందని, రైతులు అనవసరపు ఆందోళనలు చెందవద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో వానాకాలం విత్తనాల లభ్యతను వివరిస్తూ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మన జిల్లాలో రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, వచ్చే వానాకాలం పంటకు ఎక్కడా విత్తనాల కొరత రాకుండా పట్టిష్ట చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 353 విత్తన డీలర్ల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు సరఫరా చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఉన్న లక్షా 55 వేల 496 మంది రైతులకు 2 లక్షల 77 వేల 720 ఎకరాల సాగు భూమి ఉందని, వీటిలో 2 లక్షల 8 వేల ఎకరాలలో వరి పంట, 60 వేల ఎకరా లలో పత్తి పంట, 12 వేల ఎకరాలలో కూరగాయలు

మిగతా 2లో..




## పూజా సామాగ్రి కల్తీమయం

- భక్తుల మనోభావాలకు విఘాతం..
- జిల్లాలో జోరుగా విక్రయాలు..
- అనారోగ్యం పాలవుతున్న భక్తులు

సిరిసిల్ల, జూన్ 1, (ప్రజాజ్యోతి): కఠిన నియమాలు ఆచరించి పూజలు చేసే భక్తులకు కల్తీ గండం పట్టుకుంది. శుభ ముహూర్తం అయినా, శుభ కార్యమైనా పూజాదికాలు పాటించే వారి విశ్వాసాలకు కల్తీ విఘాతం కలిగిస్తుంది. దేవుడికి పెట్టే గుట్టు నుంచి సమర్థించే దీపం ధూపం వరకు అన్నీ కల్తీ మయమే. జిల్లాలో పూజ సామాగ్రి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. జిల్లాలో ఏటాపూజా

మిగతా 2లో..

## నేటి నుంచి అంగన్వాడీలు ప్రారంభం

### జిల్లావ్యాప్తంగా 587 అంగన్వాడీ కేంద్రాలు



రాజన్న సిరిసిల్ల, జూన్ 1, (ప్రజాజ్యోతి): మే ఒకటో తారీకు నుంచి మే 31 వరకు అంగన్వాడి కేంద్రాలలో ఒక పూట బడి నిర్వహిస్తూ ఆయాకు 15 రోజులు టీచర్కు 15 రోజులు చొప్పున సెలవులు ప్రకటించడం జరిగింది. ఆయా సెలవుల్లో ఉన్నప్పుడు టీచర్ సెలవులో ఉన్నప్పుడు ఆయాతో విధులు నిర్వహింప చేయడం జరిగింది. అలాగే ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా పెరుగుదల పర్యవేక్షణ కూడా నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా సెక్టార్ మీటింగ్లు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు చెక్కపల్లి సెక్టర్ లో అంగన్వాడీ టీచర్లకి ఓరియంటేషన్ నిర్వహించడం జరిగింది. అంగన్వాడి బడిబాట కుటుంబ సర్వే పెరుగుదల పర్యవేక్షణ పూర్వ

మిగతా 2లో..



## యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సజ్జద్ అలీ



జమ్మికుంట , జూన్1 (ప్రజా జ్యోతి ):– హుజురాబాద్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ గా జమ్మికుంటకు చెందిన సజ్జద్ అలీని నియమిస్తూ శనివారం ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బి వి శ్రీనివాస్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సజ్జద్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తగా, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా, కాంగ్రెస్ పార్టీకి నిక్కసైన కార్యకర్తగా పనిచేస్తున్నానని తన పనిని గుర్తించి హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం చాలా సంతోషకరమని తెలిపారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు అందుతాయని, అధిష్టానం గుర్తిస్తుందని తెలిపారు. తన నియామకానికి కృషిచేసిన ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్అధ్యక్షులు బి వి శ్రీనివాస్ కి, స్టేట్ ప్రెసిడెంట్ శివసేనా రెడ్డి కి, మజీద్ ఖాన్ కి,ఉమ్మడి జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు కి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## హనుమాన్ ఆలయాల్లో వొడితల ప్రణవ్ ప్రత్యేక పూజలు



హుజూరాబాద్/ ప్రజా జ్యోతి : హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ శనివారం హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలోని హనుమాన్ దేవాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వొడితల ప్రణవ్ను ఆలయ అర్చకులు సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి కృషి చేస్తానన్నారు. ఆంజనేయుడి దివ్యాశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, వర్షాలు బాగా కురిసి పంటలు సంవృద్ధిగా పండాలని పాడి పంటలతో సస్యశ్యామలం కావాలని ఆకాంక్షించారు. పలువురు భక్తులు వొడితల ప్రణవ్తో సెల్ఫీలు దిగారు. ఆయన వెంట ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు తాటిపల్లి రాజన్న, కాంగ్రెస్ నాయకులు సొల్లు దశరథం, కొల్లూరి కిరణ్, మ్యాకల తిరుపతి, తాళ్ళ పెల్లి రమేష్, కాజీపేట శ్రీనివాస్, సందమల్ల బాబు, మిడిదొడ్డి శ్రీనివాస్, మిడిదొడ్డి రాజు, సదానందం, గంట కిరణ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితెల ప్రణవ్



హుజూరాబాద్ / ప్రజా జ్యోతి : జూన్ 2న తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు అందరికీ శుభాకాంక్షలని, ఈ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితెల ప్రణవ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 10 సంవత్సరాల తరువాత ప్రజలు కోరుకున్న, ప్రజలు ఆకాంక్షించిన తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. మీ ఆకాంక్షలకు అనుగుణంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని చెప్పారు. తెలంగాణ వేడుకలు ప్రతి గ్రామాన కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. కాంగ్రెస్ శ్రేణులు తెలంగాణ దే ఉత్సవాల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త భాగస్వామ్యులు కావాలన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు**

కోనరావుపేట జూన్ 1(ప్రజా జ్యోతి):విత్తన డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఉన్న ఫెర్టిలైజర్ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాసిరకం విత్తనాలు ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు విడిగా విత్తనాలు తీసుకోకుండా, కంపెనీ లోగో వున్న విత్తనాల ప్యాకెట్లను మాత్రమే కొనుగోలు చేయాలని, రైతులు విత్తనాలు



వేసిన తరువాత ఖాళీ బ్యాగులను, రశీదులను భద్రపరుచుకోవాలన్నారు. లైసెన్సు కలిగిన డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలన్నారు. అధిక ధరలకు ఎవరైనా విత్తనాలను విక్రయిస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరను మాత్రమే చెల్లించాలన్నారు. డీలర్లు తమ లైసెన్సు వివరాలను విత్తన వివరాల నిల్వలను షాపు ముందు బోర్డుపై ప్రదర్శించాలని తెలిపారు. విత్తనాల నిల్వలు, ఏయే కంపెనీ విత్తనాలు అందుబాటులో ఉ న్నాయో వాటి ధరల పట్టికను ప్రతిరోజు షాపు ముందు ప్రదర్శించాలని తెలిపారు. పత్తి విత్తనాల అక్రమ రవాణా. అధిక ధరలు, నాసిరకం విత్తనాలు డీలర్లు విక్రయించినట్లయితే రైతులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట కోనరావుపేట ఎస్సై ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# పూజా సామాగ్రి కల్తీ మయం

(మొదటిపేజీ తరువాయి)

వస్తువుల వ్యాపారం కోట్లాది రూపాయల్లో జరుగుతుండగా క్రయవిక్రయాలపై నిఘా కరువైంది.

**కల్తీ అయ్యే పూజా సామాగ్రి ఇవే…**

జిల్లాలో కల్తీ పూజా సామాగ్రి యదేచ్చగా విక్రయిస్తున్నారు. కుంకుమ, పసుపు పిండిలో కెమికల్ కలిపి సరఫరా చేస్తున్నారు. ఇది ధరించడం వల్ల అలర్జీ దద్దుర్లు వస్తుంటాయి. సిద్దిపేట, కామారెడ్డి, రంగారెడ్డి జిల్లాల నుంచి దీపం నూనె సరఫరా అవుతుంది. ప్యాకెట్లు సీసాలపై నూనె తయారీని సూచించే వివరాలు కూడా లేని వాటిని విక్రయిస్తున్నారు. కంపెనీల నూనె దుర్గంధం వెదజల్లుతోంది. వెలిగించిన వత్తులు కాగడాల మాదిరి మంట వస్తుంది. లీటర్ నూనె రూ.120 నుంచి రూ. 150 వరకు విక్రయిస్తున్నారు. దీపం నూనె దుర్గంధం వెదజల్లుతూ ఉండగా అది ఎముకల నుండి తయారు చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక హారతి కర్పూరాలు పూర్తిగా కెమికల్ తో తయారు చేసినవే. వీటిని వెలిగించడం ద్వారా గాలి కాలుష్యం, శ్వాసకోశ వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు పేర్కొంటున్నారు. అగరవత్తులు కూడా కొన్ని కంపెనీలు కెమికల్ తో తయారు చేస్తూ కృత్రిమ వాసనలు సృష్టిస్తున్నాయి. తక్కువ ధరకు కల్తీ పూజ సామగ్రి సరఫరా చేస్తూ భక్తుల జేబులకు చిల్లులు వేస్తున్నారు.

**నిఘాతోనే కల్తీకి అడ్డుకట్ట..**

ఇతర జిల్లాల నుంచి జోరుగా సరఫరా అవుతున్న కొన్ని నకిలీ పూజ సామాగ్రితో ప్రజలు అవస్థలు పడుతున్నా నియంత్రించాల్సిన అధికారులు ఏం చేయలేక పోతున్నారు. తూనికలు కొలతల శాఖలో అధికారులు, ఉద్యోగులు తక్కువగా ఉండడంతో పూజా సామాగ్రి సరఫరాపై నియంత్రణ కరువైందనే చెప్పాలి. పోలీస్ మున్సిపల్ రెవెన్యూతో పాటు తూనికలు కొలతల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి నకిలీ వస్తువుల విక్రయాలపై నిఘా పెంచాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుకుంటున్నారు.

**తనిఖీలు చేపడతాం…**

**-(లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రూపేష్ కుమార్)**

పరిమాణం నాణ్యత విషయంలో తేడా వస్తే చర్యలు తీసుకుంటామని లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రూపేష్ కుమార్ అన్నారు. పూజా సామాగ్రి విషయంలో కల్తీ జరిగితే సహించేది లేదని, జిల్లావ్యాప్తంగా తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా కల్తీ జరిగితే మాకు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

# సమృద్ధిగా విత్తనాలు

మొదటిపేజీ తరువాయి..

పండ్లు ఇతర పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో ప్రతి పంటకు సంబంధించి అవసరానికి మించి 50 శాతం అదనంగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడా విత్తనాల కొరత లేదని, ఎక్కడైనా విత్తనాల రవాణా, తదితర అంశాలలో చిన్న, చిన్న ఇబ్బందులు వచ్చి ఒకటి, రెండు రోజులు రైతులకు చేరడంలో ఆలస్యం కావచ్చని, విత్తనల స్టాక్ కు ఎక్కడ కొరత లేదని కలెక్టర్ తెలిపారు. రైతులు క్షేత్రస్థాయిలో సాగు చేస్తున్న పంటలు వారు వినియోగిస్తున్న విత్తనాలపై వ్యవసాయ అధికారుల ద్వారా సర్వే నిర్వహించి, సదరు విత్తనాలు సమీప విత్తన డీలర్ల వద్ద అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. వానకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమయ్యే పచ్చి రొట్టె విత్తనాలు సైతం అందుబాటులో ఉన్నాయని, వరి సన్న రకాల విత్తనాల స్టాక్ లు, పత్తి విత్తనాలలో 134 రకాల విత్తనాలు అధికంగా ఉన్నాయని తెలిపారు. బీజీ3 వంటి పత్తి విత్తనాలను నిషేధించడం జరిగిందని, వీటిని ఎక్కడా డీలర్లు విక్రయించకుండా చర్యలు తీసుకున్నామని, రైతులు ఎక్కడ కూడా ఈ విత్తనాలను ఉపయోగించవద్దని, ఎవరైనా ఈ విత్తనాలు విక్రయిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి విత్తనపు, ఎరువుల డీలర్ దుకాణాలను తనిఖీ చేస్తూ స్టాక్ పరిశీలిస్తున్నామని, ప్రతి దుకాణం వద్ద అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలు, వాటి రేట్లను నోటీస్ బోర్డ్ పై ఏర్పాటు చేయాలని, ప్రతి విక్రయం వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నామని తెలిపారు. పోలీసు శాఖ సహకారంతో నకిలీ విత్తనాల విక్రయాలపై గట్టి నిఘా ఏర్పాటు చేశామని, రైతులు ప్రభుత్వం గుర్తించిన లైసెన్స్ విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా బిల్లు రశీదు తీసుకోవాలని, సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని కలెక్టర్ సూచించారు. విత్తనాల లభ్యతపై రైతులకు ఉన్న అపోహలు తొలగించేందుకు కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని, రైతులకు అపోహలు సందేహాలు ఉంటే కాల్ సెంటర్ నెంబర్ 9573951060 కు ఫోన్ చేయాలని కలెక్టర్ కోరారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే అబద్ధపు ప్రచారాలను రైతులు నమ్మవద్దని, జిల్లాలో ఎక్కడా విత్తనాల కొరత లేదని , రైతులకు అవసరమైన విత్తనాలు సకాలంలో సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. పత్రికా సమావేశంలో పాల్గొన్న రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ, కల్తీ విత్తనాలను అరికట్టేందుకు పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, రైతులు ప్రభుత్వం గుర్తించిన సర్టిఫైడ్ డీలర్ల వద్ద నుంచి మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని , విడిగా ఎక్కడా విత్తనాలు కొనుగోలు చేయవద్దని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి కల్తీ విత్తనాలను రాకుండా అంతర్ జిల్లా అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. నకిలీ విత్తనాలపై ఏదైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని పోలీస్ కమిషనర్ కోరారు. ఈ పత్రిక సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## 3వ తేదీ నుంచి పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు



మొదటిపేజీ తరువాయి..

సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. ఆయా పరీక్షలకు జిల్లా నుంచి మొత్తం 120 విద్యార్థులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షలు ఈ నెల 3 వ తేదీన మొదలై 11వ తేదీ దాకా కొనసాగనున్నట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మంచినీరు, టాయిలెట్లు సక్రమంగా ఉండేలా చూడాలని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే సరిచూసుకోవాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతిలేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచేలా చర్యలు చేపట్టాలని అన్నారు. సెస్ అధికారులు విద్యుత్ సరఫరాలో లోపం లేకుండా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పరీక్షలకు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఎండా కాలం నేపథ్యంలో పరీక్ష కేంద్రం లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు ఉండాలని సూచించారు. సమావేశంలో డీఈఓ రమేష్ కుమార్, పర్యవేక్షకులు వేణు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అంగన్వాడీలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

థమిక విద్య పాలు గుడ్లు బియ్యం పప్పు నూనె పోపు దినుసులు కురుకురే బాలామృతం నిలువల గురించి పరిశీలించడం జరిగింది. అలాగే తంగళ్ళపల్లి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో స్థానిక వైద్యాధికారి దీప్తి పాల్గొని మహిళలకు సంబంధించి వస్తున్నటువంటి గర్భాశయ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే జీవనశైలి వ్యాధులు బిపి, షుగర్ లాంటివి ఏ విధంగా నియంత్రించుకోవాలి మంచి ఆహార పదార్థాలు ఏ విధంగా తీసుకోవాలి అనే విషయం గురించి కూలంకషంగా వివరించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో బేటి బచావో బేటి పఢావో భాగంగా ఆడపిల్లలు నిష్పత్తి పెంచడానికి సంస్థాగత డెలివరీలు పెంచడానికి త్రైమాసిక పరీక్షలు చేయించుకోవడం గురించి వివరించడం జరిగింది.. చెక్కపల్లి లో జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ నిర్మల సిరిసిల్ల ప్రాజెక్టులోని తంగళ్ళపల్లిలో జరిగిన కార్యక్రమంలో సిడిపిఓ అలేఖ్య, మెడికల్ ఆఫీసర్ దీప్తి ,సూపర్వైజర్ సుస్మిత, డిహబ్ కోఆర్డినేటర్ రోజా, జండర్ స్పెషలిస్ట్ దేవిక తదితరులు పాల్గొన్నారు.



**తెలంగాణ కాంగ్రెస్ పార్టీ లీగల్, ఆర్టీఐ, హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా నాయీమా నాసారి**

వేములవాడ, మే 31, (ప్రజాజ్యోతి): తెలంగాణ కాంగ్రెస్ పార్టీ లీగల్, ఆర్టీఐ, హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ వేములవాడకు చెందిన సీనియర్ న్యాయవాది నాయీమా నాసారి ను నియమిస్తూ రాష్ట్ర ఛైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని కార్యాలయంలో జాయింట్ కన్వీనర్ గ నియమస్తూ ఆర్డర్ కాపిని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జాయింట్ కన్వీనర్ నాయీమా నాసారి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ లీగల్, ఆర్టీఐ, హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ నియమించినందుకు రాష్ట్ర ఛైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ, లీగల్ సెల్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు, రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు అది శ్రీనివాస్ ఆధ్వర్యంలో లీగల్ సెల్ ను అభివృద్ధి పథంలో తీసుకువెళ్తానని తెలియజేశారు.

## వృధా ఖర్చు చేసే కంటే ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ఎంతో మేలు

**యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుమ్మ రాజ్ కుమార్**



సుల్తానాబాద్ జూన్ 1 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పట్టణానికి చెందిన యువ సంకల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పద్మశాలి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ నిశాంత్ పుట్టినరోజు సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ యువ సంకల్ప ఫౌండేషన్ వెన్నుముకగా వ్యవహరిస్తున్న మా నిశాంత్ పుట్టినరోజు ప్రతి సంవత్సరం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటున్న మహోన్నత వ్యక్తి తుమ్మ నిశాంత్ అని ఎవరికీ ఆపద ఉన్న వారి భుజం తట్టి నిలిచే వ్యక్తి నిశాంత్ అని ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఈ దివ్యంగుల మధ్యన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని పుట్టినరోజులు అంటే ఇలాంటి అంగులు ఆడంబరాలు చేసుకోకుండా ఆకలితో కడుపునిండా అన్నం పెడితే ఆ పుణ్యమే వేరని అన్నారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి. తుమ్మ వెంకటేశం. సభ్యులు మిత్రులు. ఆషాడపు క్రాంతి కుమార్, దేశెట్టి రమేష్, వెనగంటి వరుణ్ తేజ్,భగవాన్,సేంటరించార్జ్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నకల్వలలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



సుల్తానాబాద్, 01( ప్రజా జ్యోతి): హనుమాన్ పెద్ద జయంతి వేడుకలను మండలంలోని చిన్నకల్వల గ్రామంలో గల రామాలయంలో సుగుణాకర్ రావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. హోమం తో పాటు ప్రత్యేక పూజలను చేసి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు తో పాటు జీవీ కృష్ణారావు, మాజీ సర్పంచ్ ఏరుకొండ తిరుపతి, కృష్ణారావు తో పాటు అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# దశాబ్ద కాలం గడిచిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే!

**నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం**
**పదేళ్లలో అభివృద్ధి ఎక్కడ ? నిధులు నియామకాలు ఎక్కడ?**
**తెలంగాణ ఉద్యమకారుడు మహమ్మద్ అంకుష్**





జమ్మికుంట,జూన్1 (ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష స్వరాష్ట్ర ఏర్పాటు, దీనికోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఉద్యమించి రాష్ట్ర ఏర్పాటుకు సహకరించినటువంటి వాళ్లే, దీనికి అతి ప్రధానమైనది 1200 మంది విద్యార్థుల ఆత్మబలిదానం, ఫలితంగా తెలంగాణ రాష్ట్రం 2014–జూన్ 02న సిద్ధించింది. రాష్ట్ర ఏర్పాటులో ప్రతి ఒక్కరి శ్రమ, అమరుల త్యాగం ఉన్నది అనేటువంటి విషయాన్ని గుర్తించాలి. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మొదటిసారిగా ఉద్యమకారుడు అయినటువంటి కెసిఆర్ ఆధ్వర్యంలో తొలి ప్రభుత్వం ఎన్నో ఆశలతో ఏర్పడింది. తెలంగాణ ప్రజల బ్రతుకులు మారుతాయి, నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయి, ప్రజలందరికీ విద్యా ఉపాధి అవకాశాలు దొరుకుతాయి, ఎంతో ఆశతో ఎదురుచూసిన కొత్త ప్రభుత్వంలో ప్రజలకు నిరాశే ఏర్పడింది. ఇప్పటివరకు ఉద్యమకారుడైనటువంటి కెసిఆర్, టిఆర్ఎస్ పార్టీ ఇక నుండి రాజకీయ పార్టీగా మారుతుందని తానే స్వయంగా ప్రకటించాడు. మేము రాజకీయం చేస్తాం తప్ప ఉద్యమకారుల యొక్క ఆకాంక్ష మాకు అవసరం లేదు అనేటువంటి భావనను వ్యక్తపరచాడు. కెసిఆర్ యొక్క అసలు స్వరూపం ఒక్కొక్కటి బయటకు రావటం జరుగుతున్నది.. ప్రధానంగా తెలంగాణను వ్యతిరేకించినటువంటి నాయకులను తన క్యాబినెట్ లోకి చేర్చుకోవడం, తెలంగాణలో ఇకనుండి ఎటువంటి ధర్నాలు నిరసనలు ఉండద్దు అని ధర్నా చౌక్ ఎత్తివేయటం, తెలంగాణ ఉద్యమానికి జేఏసీ కన్వీనర్ గా ఉన్న ప్రొపెసర్ కోదండరాం సార్ ను అరెస్టు చేయడం, తెలంగాణ అంటేనే కెసిఆర్ ఫ్యామిలీ అన్నట్టుగా ప్రజల్లో ఒక భ్రమను కల్పించడం, ఆత్మ బలిదానం చేసుకున్నటువంటి ఉద్యమకారుల కుటుంబాలకు ఎటువంటి సహకారం అందించకపోవడం, ముఖ్యంగా శ్రీకాంతాచారి కుటుంబానికి ఎటువంటి రాజకీయ పదవులు ఇవ్వకపోవడం, నిజాం ప్రభువు గోల్కొండ కోట నుండి పరిపాలన సాగించినట్టు, కెసిఆర్ దొర ప్రగతి భవన్ అనేటువంటి గడిని నిర్మించుకొని, దాని చుట్టూతా ఇనుప కంచను ఏర్పాటు చేసుకొని ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అనుమతి లేకుండా అందుబాటులోకి రాకుండా చూడటం జరిగింది.అసలు ప్రజలు తమ సమస్యలను చెప్పుకునే పరిస్థితి తెలంగాణలో లేకుండా పోయింది. దీనికి తోడు కెసిఆర్ ఫ్యామిలీ ఇష్టం వచ్చిన రీతిలో భూ ఆక్రమణలు చేయడం, లక్షల కోట్లు దోపిడీ చేయడం బాగా పెరిగిపోయింది. మేము ఏది ఆశించి ఉద్యమం చేసామో ఆ ఉద్యమ ఆకాంక్షలు మాత్రం నెరవేరకుండా పోయాయి. నేటికీ దశాబ్ద కాలం పూర్తయినప్పటికీ నికార్సైన ఉద్యమకారులకు ఎటువంటి లబ్ధి చేకూర లేదు అని చెప్పడంలో ఎటువంటి అతిశయక్తి లేదు. దీనికి తోడు ప్రతిపక్షాలు అనేటివే లేకుండా ఉండాలి అనే నియంతృత్వ ధోరణి, దొరల పోకడ, ప్రశ్నించే ఉద్యమకారుల పైన కేసులు పెట్టి జైల్లో పెట్టడం లాంటివి పరిపాటిగా మారిపోయాయి. దశాబ్ద కాలం పూర్తి అయిన తర్వాత కేసీఆర్ నిజస్వరూపం గమనించిన తెలంగాణ ప్రజలు ఒక్కసారిగా కాలోజీ నారాయణ చెప్పిన సూక్తిని గుర్తుకు తెచ్చుకున్నారు " ప్రాంతేతరుడు మోసం చేస్తే ప్రాంతం అవతలికి తరిమి వెయ్యాలి.. ప్రాంతం వాడే మోసం చేస్తే ప్రాంతంలోనే పాతర పెట్టాలి " అన్న భావాన్ని వొంటపట్టించుకున్న తెలంగాణ ప్రజలు 2023 నవంబర్ – డిసెంబర్ లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కేసీఆర్ పార్టీని ప్రజలు భూస్థాపితం చేశారు... దొరల గడిలో బంధీ అయిన తెలంగాణను దశాబ్ద కాలం తర్వాత గడిలా సంకెళ్లు తెంపుకొని స్వేచ్ఛ వాయువులు పీల్చుకున్నంత పని అయింది. మొత్తానికి దశాబ్ద కాలంలో తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నటువంటి చందంగా మారిపోయింది. ఇకనైనా కొత్త ప్రభుత్వం కొత్త ఆశలు "మార్పు రావాలి కాంగ్రెస్ కావాలి" అనే నినాదంతో వచ్చిన కాంగ్రెస్ పార్టీ సామాన్య ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తాయని, ప్రజా పాలన కొనసాగిస్తారని, కెసిఆర్ చేసిన తప్పులను వీరు చేయరని ఆశిస్తూ తెలంగాణ ఉద్యమకారులని గుర్తించి పదవులు ఇవ్వాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ని వేడుకుంటు తెలంగాణ ఉద్యమకారుడు మహమ్మద్ అంకుష్ తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ ఏర్పాటు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల వాటా ఇవ్వండి

**సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కు ఐ ఎఫ్ టి యు వినతి**



గోదావరిఖని, మే 31 (ప్రజా జ్యోతి) సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా సంస్థ లాభాల నుంచి వాటా చెల్లించాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ శుక్రవారం గోదావరిఖనిలో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు చాలి చాలని వేతనాలతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. కేవలం నామమాత్రంగా రోడ్లు, భవనాల శాఖకు చెందిన జి.ఓ.ను అమలు చేస్తూ సింగరేణి యాజమాన్యం చేతులు దులుపుకుందని ఆరోపించారు. ఎన్.టి.పి.సి, నగర పాలక సంస్థలో పని చేస్తున్న మున్సిపల్ ఉద్యోగుల కంటే అతి తక్కువ వేతనాలను, ఇతర అలవెన్స్లను పొందుతున్న పరిస్థితి సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఉన్నారు. దీంతో సింగరేణి సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులంతా పిల్లలను చదివించుకోలేక, ఇంటి అద్దె అద్దేలు కట్టలేక పోతున్నారని, కోల్ ఇండియాలో జరిగిన ఒప్పందాన్ని సైతం అమలు చేయకపోవడం బాధాకరమైన విచారం వ్యక్త చేశారు. కార్మికులకు చట్టబద్ధంగా రావలసిన సౌకర్యాలను సైతం అమలు చేయడం లేదని ,లీవులు, పండుగ సెలవులు వంటి కనీస హక్కులు కూడా యాజమాన్యం అమలు చేయడం లేదని,పర్మనెంట్ కార్మికులు, కాంట్రాక్టు కార్మికుల సమీష్టి కృషితో ప్రతి 3 యేటా సింగరేణి సంస్థకు లాభాలు వస్తున్నప్పటికి ఈ లాభాలలో కాంట్రాక్టు కార్మికులకు ఒక్క పైసా కూడా ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. సింగరేణిలో సంవత్సరాల తరబడి పని చేస్తున్న నైపుణ్యం గల కార్మికులకు స్కిల్డ్ వేతనాలు ఇచ్చే విధంగా, టెండర్లలో మార్పులు తేవాలని కోరారు. 5 సం॥రాల సీనియార్టీ కలిగిన కాంట్రాక్టు కార్మికులకు ఆన్ స్కిల్డ్ వేతనాల నుండి సెమిస్కిల్ వేతనాలు ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని,. ప్రతీ కార్మికునికి అలవెన్స్ ల రూపేణ, జాతీయ సెలవులు, లీవులు, ఇతర చట్టబద్ధ హక్కులు, 2013 లో జరిగిన ఒప్పందం ప్రకారముగా హైపవర్ కమిటి వేతనాలను అమలు చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో రమేష్ యూనియన్ నాయకులు పులిపాక రాజేందర్, ఎర్రల సారయ్య, ఏ.మహేష్ ఉన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి ప్రత్యేక పూజలు

**పట్టు వస్త్రాలు సమర్పించిన బొద్దుల రవీందర్,గొల్లపల్లి రామమూర్తి**



జమ్మికుంట,జూన్1( ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో శనివారం రోజున హనుమాన్ జయంతి ఉత్సవాలు ఆలయ అర్చకులు శేషం వరప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు... హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ గణపతి , శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కి, శ్రీ భక్తాంజనేయ స్వామి లకు పంచామృత అభిషేకం , నాగవల్లి దళం – తమలపాకుల పూజ, విశేష అలంకరణ చేశారు..అనంతరం భక్తులకు ప్రధాన హారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల రవీందర్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రామమూర్తి దంపతులు స్వామి వార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు... జయంతి ఉత్సవాలకు హాజరైన వందలాదిమంది భక్తులకు దాస్యపు వెంకట్రామ నరసయ్య దంపతులు, గర్రెపల్లి లక్ష్మీనారాయణ దంపతులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు... ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ జూగురు సదానందం, కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ కొక్కుల శశిధర్, హనుమాన్ దీక్ష పరులు కూరపాటి సాయి కృష్ణ, జితేందర్, ఉపేందర్ , ప్రశాంత్ , సతీష్, చిరంజీవి వేలాది భక్తులు పాల్గొన్నారు.





## అవతరణ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన సింగరేణి ఆర్జీవన్ జిఎం

గోదావరిఖని, జూన్ 1 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర అవిర్భావ వేడుకల ఏర్పాట్లను సింగరేణి ఆర్జీ-1 జియం చింతల శ్రీనివాస్ పరిశీలించారు.శనివారం జి ఎం వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులతో గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంను సందర్శించారు. వేడుకలకు వచ్చి వారికి ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జియం చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా ఆదివారం సాయంత్రం జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో ఫుడ్ కోర్ట్ స్టాల్స్, ప్రముఖ కళాకారులచే ధూం ధాం,తెలంగాణ కల్చరల్ షో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతం లోని కార్మిక నాయకులు,కార్యకర్తలు,కార్మికులుఅధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జీఎం రాం మోహన్, ఏజియం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు,డి జియం సివిల్ వర ప్రసాద్, ప్రభాకర్,డిజియం ఏరియా వర్క్స్ షాఫ్ జితేందర్ సింగ్,సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బంగారు సారంగపాణి పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు షాఖీర్ తో ఎవరికి ఎలాంటి హాని లేదు

**మా తండ్రి కావాలనే ఆరోపణలు చేస్తున్నాడు**
**మోహినోద్దీన్ కుమారుడు నజీర్**

మెట్ పల్లి ప్రతినిధి జూన్ 01 ( ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రజలతో అనునిత్యం కలిసిమెలిసి ఉండే మహ్మద్ షాఖీర్ తో తనకు ఎలాంటి హానీ లేదని తన ఎదుగుదలకు షాఖీర్ సహాయం చేస్తున్నాడనే కోపంతో తన తండ్రి అనవసరమైన ఆరోపణలు చేస్తున్నాడని అసత్య ఆరోపణలు ఎవరు నమ్మవద్దని మెట్‌పల్లి పట్టణం అర్బన్ కాలనీకి చెందిన ఖాజా మోహినోద్దీన్ కుమారుడు నజీర్ తెలిపారు. ఖాజా మోహినోద్దీన్ షాఖీర్ పై పోలీసులకు పిర్యాదు చేసిన నేపథ్యంలో నజీర్ విలేకరులతో దుబాయ్ నుండి ఫోన్ లో మాట్లాడారు. తాను గల్ఫ్ వెళ్లి డబ్బులు సంపాదించుకొని షాఖీర్ సహకారంతో స్థలం కొనుక్కొని ఇల్లు కట్టుకున్నానని తన తండ్రి ఆస్థిలో వాట కూడా ఇవ్వలేదని తన ఎదుగుదలకు షాఖీర్ సహకరించడం ఓర్వలేకనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నాడని పేర్కొన్నాడు. షాఖీర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ప్రజా సేవకుడు కాబట్టి ఇదే అదునుగా భావించి కొందరు ఇతర పార్టీల నాయకులు తన తండ్రి ని వాడుకొని షాఖీర్ పరువు ప్రతిష్టలు దిగజార్చే విధంగా పోలీసులకు తప్పుడు పిర్యాదులు చేయిస్తున్నారని తనకు తన కుటుంబానికి ఎలాంటి షాఖీర్ తో ఎలాంటి హానీ లేదని తన తండ్రి మాటలు ఎవరు నమ్మవద్దని నజీర్ తెలిపారు.

## ఆలయాల్లో పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు

**హనుమాన్ చాలీసా పారాయణం చేసిన అర్చకులు, భక్తులు**



మెట్ పల్లి ప్రతినిధి జూన్ 1 (ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యమాపూర్,ఫకిర్ కొండాపూర్, వేములకుర్తి,బర్ది పూర్ ,మూలరాంపూర్ ,ఎర్దండీ, కోమటి కొండాపూర్ ,కోజన్ కోత్తుర్, వర్షకోండ, కేశపూర్ , ఇబ్రహీంపట్నం, డబ్బ,ఎర్రా పూర్, అమ్మకపేట్ గ్రామాలలోని అంజనేయస్వామీ ఆలయాలలోపెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామాలలోని ఆంజనేయస్వామి, శ్రీ సీతారాముల ఆలయాలలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆంజనేయ స్వామి నీ దర్శనం చేసుకుని హనుమాన్ చాలీసా పారాయణం, హనుమాన్ దండకము పారయణం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అర్చకులు అర్చనలు తదితర పూజలను నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మాజీ సి అండ్ ఎండి దోపిడి

**బీ.ఆర్.ఎస్ పాలనలో**
**తెలంగాణ ఆకాంక్షలు నెరవేరలేదు**
**కాంగ్రెస్ తో దోస్తీ కట్టినా**
**సమస్యలపై సమరమే**
**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని**



గోదావరిఖని, జూన్ 1 (ప్రజా జ్యోతి) బీఆర్ఎస్ దశాబ్ద పాలనలో తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేరలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.శనివారం గోదావరిఖనిలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు .బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాలరాసిందని, కనిపించకుండా నియంతృత్వ పాలన కొనసాగించిందని ఆక్షేపించారు.ధనిక రాష్ట్రమంటూ అప్పులకుప్ప చేసిందని అందుకే ప్రజలు ఎన్నికల్లో ఓడించారన్నారు.ఇప్పటికైనా ఆ పార్టీ బుద్ది తెచ్చుకొని నిర్మాణాత్మకంగా ప్రజలకు దగ్గరై పనిచేయాలని సూచించారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు చేయవద్దని,తెలంగాణ అభివృద్ధి ఆకాంక్షలు నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. గత పాలనలో అన్ని సంస్థలను ఆర్థికంగా కుప్పచేశారని, విద్యుత్తు,ఇరిగేషన్ తోపాటు సింగరేణిని కూడా నాశనం చేశారన్నారు.ఇప్పుడు కొత్త ప్రభుత్వం దగ్గర డబ్బు లేదని, సర్దుబాటు చేస్తున్నారన్నారు. సింగరేణిలో గత సి అండ్ ఎం.డి శ్రీధర్ వేలకోట్లు దోపిడి చేశారని, అందులో పాలకులను కూడా భాగస్వాములను చేశాడని విమర్శించారు.ఈ కుంభకోణంపై న్యాయమూర్తితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇరిగేషన్ పేరున మేడిగడ్డ మేలుకంటే కీడు జరిగిందన్నారు. తెలంగాణ అధికార గీతం, చిహ్నం పై బీఆర్ఎస్ పార్టీ రాజకీయం చేస్తూ ధర్నాలు చేయడం మంచిది కాదని,వారి అభిప్రాయాలు చెబితే మంచిదన్నారు. అధికారిక చిహ్నంపై ఇంకా తుదినిర్ణయం తీసుకోలేదని అందరితో చర్చించాక నే నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పాడని అన్నారు. బీ.ఆర్.ఎస్ కాంగ్రెసు రెండూ బూర్జువా పార్టీ లేనని కాంగ్రెసుతో కలిసి పనిచేసినంత మాత్రాన ప్రజాసమస్యలపై పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో దేశంలో బీజేపి అత్యంత ప్రమాదకారి అని అందువల్లనే కాంగ్రెసుతో కలిసి పనిచేస్తున్నామని, రాష్ట్రంలో బీఆర్ఎస్ కూడా ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు.మోడి ఎన్నికల్లో ముస్లిం వ్యతిరేకత విద్వేషం రెచ్చగొట్టి హిందూ పేరుతో గెలువాలని ప్రచారం చేశాడని అన్నారు.కాంగ్రెసు గెలిచిన చోట సిపిఐ బలం ఉందని, భవిష్యత్తులో 25 నుండి 30స్థానాల్లో పార్టీ బలోపేతంపై దృష్టి పెడుతున్నామని అన్నారు. విలేకరుల ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు వి.సీతారామయ్య, జిల్లా సిపిఐ కార్యదర్శి తాండ్ర సదానందం, నాయకులు ఎల్.ప్రకాశ్, వై.వి.రావు, మడ్డి ఎల్లయ్య, కె.స్వామి, ఆరెల్లి పోషం, కన్నం లక్ష్మి నారాయణ, కే.కనకరాజు ఈ సమావేశంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.సీతారామయ్య, కొరిమి రాజకుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, నాయకులు ఎల్.ప్రకాశ్, వెంకటస్వామి, వీరభద్రయ్య,వై.వి.రావు,మడ్డి ఎల్లయ్య,ముస్కే సమ్మయ్య పాల్గొన్నారు.

# పాఠశాలల ప్రారంభానికి ముందే పాఠశాల నిర్వహణ నిధులు విడుదల చేయాలి

**రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జాలి మహేందర్ రెడ్డి**

ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో : రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఈ విద్యా సంవత్సరము జూన్ 12 నుండి ప్రారంభమవుతున్నాయి. ప్రారంభాని కంటే ముందే పాఠశాల నిర్వహణ గ్రాంట్లు విడుదల చేయాలని రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ జాలి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాలలు ప్రారంభమైన తర్వాత విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్లు, మిడ్ డే మీల్స్ రిజిస్టర్స్, డైలీ అటెండెన్స్ రిజిస్టర్లు, డస్టర్లు, చాక్ పీసులు, వైట్ పేపర్స్ బండిల్స్ , వార్షిక ప్రణాళికలు, టీచర్ డైరీలు, , ప్రోగ్రెస్ కార్డులమార్కుల రిజిస్టర్లు, లీవ్ అకౌంట్ బుక్స్, వేతన బిల్లులు చేయడానికి ఆన్లైన్ ఖర్చులు, చిన్న చిన్న రిపేర్లు ఇతర సామాగ్రి కొను చేయుటకు డబ్బులు అవసరం ఉంటాయి. అదేవిధంగా బడిబాట కార్యక్రమానికి కరపత్రాలు, బ్యానర్స్ ప్రింట్ చేసుకోవాల్సి ఉంటుంది, విద్యా సంవత్సరంలో ప్రారంభానికి ముందే తెలంగాణ అవతరణ దినోత్సవం నిర్వహించుట, స్వాతంత్ర, గణతంత్ర దినో త్సవ వేడుకలు జాతీయ నాయకుల జయం తులు,వర్ధంతిలు వేడుకలు నిర్వహించడానికి నిధులు అవసరం ఉంటాయి. ఈ నిధులన్నీ కూడా పాఠశాల నిర్వహణ గ్రాంట్ నుండి ప్రధానోపాధ్యాయులు ఉపయోగించుకుంటారు.కానీ ఈ నిధులను ప్రభుత్వం ఎప్పుడో ఆరు, ఏడు నెలల తర్వాత,లేదంటే ఫైనాన్షియల్ ఇయర్ ఎండింగ్ మార్చ్ 2025 చెల్లింపులు చేస్తారు. ఈ విధంగా చేయడం వల్ల ప్రధానోపాధ్యాయులకు ఆర్థిక భారం పడుతున్నది. ఏ సామాగ్రి లేకున్నా కూడా కష్టమే అవుతుంది. విద్య పై పెట్టే పెట్టుబడికి ఆదాయం రాదు. కానీ సమాజానికి ఉపయోగపడే బావి భారత పౌరులను తయారుచేసే పాఠశాలలు బలోపేతంగా ఉండాలి. రాష్ట్ర ముఖ్య మంత్రి గారే స్వయంగా విద్యాశాఖను నిర్వహిస్తున్నారు కాబట్టి గత సర్కారు విధానాలను స్వస్తి పలికి, సత్వరమే పాఠశాల నిర్వహణ గ్రాంట్ నిధులను విడుదల చేయాలని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జాలి మహేందర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కు జాతీయస్థాయి అవార్డు

**ఐఐఐఈ పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న బలరాం**




గోదావరిఖని , జూన్ 1(ప్రజాజ్యోతి)సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్ కు జాతీయస్థాయి అవార్డు లభించింది. ట్రిపుల్ ఐఇ (ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్) సంస్థ వారు ప్రతిష్టాత్మక పెర్ఫార్మెన్స్ ఎక్సెలెన్స్ అవార్డు 2024 కు ఎంపిక చేసింది. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరీలో శుక్రవారం రాత్రి జరిగిన 24వ జాతీయ స్థాయి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ చైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ తరపున డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్ ఎన్.వి.కె.శ్రీనివాస్ ఈ అవార్డును అందుకున్నారు.కాగా ఎన్.బలరామ్ సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపునకు నిత్యం సమీక్షలు నిర్వహించారు. గనుల వారీగా లక్ష్యాల సాధనకు దిశా నిర్దేశం చేశారు.ఆయన చూపిన చొరవతో 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ తన చరిత్రలోనే అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గుఉత్పత్తిని, బొగ్గు రవాణాను సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పింది. అంతేకాదు 35,700 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించింది. గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఉత్పత్తి కన్నా అధికంగా సాధిస్తూ సరికొత్త రికార్డులు సృష్టించడంతో జాతీయ స్థాయిలో సింగరేణి మంచి పేరు వచ్చింది. ఈ నేపథ్యంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ వారు ఆయనకు వ్యక్తిగతంగా పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు -2024ను బహుకరించారు.అలాగే కంపెనీల విభాగంలో అద్భుతమైన పనితీరును కనపరిచిన కంపెనీగా సింగరేణికి పెర్ఫార్మెన్స్ ఎక్సలెంట్ అవార్డును నిర్వాహకులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ నుండి జనరల్ మేనేజర్ (ఎం ఎస్) టి. సురేష్ బాబు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ఎన్ భాస్కర, డీజిఎం(ఐఈ) సిహెచ్ సీతారాంబాబు, ట్రిపుల్ ఐ ఈ గౌరవ కార్యదర్శి ఏవీవీ ప్రసాద్ రాజు పాల్గొన్నారు.

## అంజన్న భక్తులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేసిన వెలిచాల యువసేన

మల్యాల, జూన్ 1 (ప్రజా జ్యోతి) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారం పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు సేవా సమితి ఆధ్వర్యంలో సేవాసమితి నాయకుడు గుమ్మడి రమేష్ కొండగట్టు అంజన్న ఆలయానికి వచ్చే భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు,ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని షామియానాలు ఏర్పాటు చేశారు.వెలిచాల కుటుంబం సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని,భక్తులు ఇబ్బంది పడకుండా రాజేందర్ రావు ఆదేశాల మేరకు వెలిచాల సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు గుమ్మడి రమేష్ వెల్లడించారు. గుమ్మడి రమేష్, జగిత్యాల జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు తరాల తిరుపతి,ల్సేవా సమితి సభ్యులు,వెలిచాల రాజేందర్ రావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో అక్టోబర్ లో పంచాయతీ ఎన్నికలు

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు కూడా అప్పుడే..**
**రుణమాఫీ పూర్తయ్యాకే నిర్వహించే అవకాశం**
**అప్పటికి బీసీ రిజర్వేషన్లూ కొలిక్కి తెచ్చే కసరత్తు**

శంకరపట్నం, జూన్ 1 (ప్రజా జ్యోతి) పంచాయతీలతో పాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకూ ఒకే సారి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయడంతోపాటు బీసీ రిజర్వేషన్ల అంశం తేలాకే ఈ ఎన్నికలకు వెళ్లాలన్న యోచనలో తెలంగాణ సర్కా రు ఉన్నట్లు తెలిసింది. వాస్తవానికి లోక్‌సభ ఎన్నికల ఫలి తాలు వెలువడిన తర్వాత జూన్‌లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, బీసీ రిజర్వేషన్ల విషయం తేలకపోవడం, కులగణనకు ఇంకా సమ యం పట్టే అవకాశం ఉండడంతో తర్జన భర్జన పడు తోంది. కులగణన వివరాల ప్రకారం కాకుండా కేవలం ఓటరు జాబితాలో పేర్కొన్న కులాల వారీగా రిజర్వేషన్లను లెక్కగట్టి ఎన్నికలకు వెళ్తే కోర్టుల్లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. మరోవైపు ఆగష్టు 15లోపు రుణమాఫీ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రుణమాఫీ పూర్తయితే ప్రజల్లో సానుకూలత పెరుగుతుందని ఆ పార్టీ భావిస్తోంది. అప్పటిలోగా కులగణనపైనా స్పష్టత వస్తుందని, అక్టోబరులో ఎన్నికలను నిర్వహిస్తే బాగుంటుందనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.




### రిజర్వేషన్ల ఖరారుపై సమాలోచన

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలంటే ముందుగా బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉంది. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు జనాభా కులగన ప్రకారం రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లను కల్పిస్తున్నారు. బీసీలకు మాత్రం ఇతర రాష్ట్రాలు వాటి విచక్షణ మేరకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికలను జరుపుతున్నాయి. స్థానిక ఎన్నికల్లో బీసీ జనాభా కులగనమేరకు రిజర్వేషన్లను పెంచాలనే డిమాండ్ కొన్నేళ్లుగా ఉంది. అయితే, రిజర్వేషన్లు 50శాతం కంటే మించకూడదని గతంలో సుప్రీం కోర్టు స్పష్టమైన ఆదేశాలను జారీచేసింది. దీంతో ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగబద్ధ విధానంలో జనాభా లెక్కల ప్రకారం పోగా.. మిగిలింది బీసీలకు కేటాయించాల్సి రావడమే సమస్యగా పరిణమించింది. ఈ విధానం కోసమైతే ఓటరు జాబితాను పరిశీలించి, వివరాలు సేకరిస్తే రిజర్వేషన్లను నిర్ణయించవచ్చు. అయితే, అప్పుడు తమకు రిజర్వేషన్ తగ్గిందనే అంశంపై బీసీలు సహా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం ఎన్నికలపైనా ప్రభావం చూపే అవకాశం ఉంది. గతంలో తెలంగాణ లోబీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 నుంచి 23 శాతానికి తగ్గించింది

### తెలంగాణ రాష్ట్రం ఏర్పడ తరువాత

ఇదే విధానంలో 2019లో స్థానిక ఎన్నికలను నిర్వహించింది. అప్పుడు కొంతమంది కోర్టుకు వెళ్లడంతో.. ఆ ప్రభుత్వాన్ని కోర్టు ఈ విధానంలో ఎందుకు వెళ్లారంటూ మందలించింది. ఈ ఒక్కసారికి అనుమతించాలని, తరువాత నిర్వహించబోయే ఎన్నికలకు రిజర్వేషన్లను తేల్చి, జనాభా లెక్కల ప్రకారమే నిర్వహిస్తామని గత ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. కానీ, ఆతర్వాత ఇందుకు అవసరమైన చర్యలను తీసుకోకపోవడం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి సమస్యగా మారింది. మరోవైపు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖరారు చేయాల్సిన బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన వకుళాభరణం కృష్ణమోహన్ నేతృత్వంలోని పూర్తిస్థాయి డెడికేటెడ్ కమిషన్ (బీసీ కమిషన్) కృషి చేస్తోంది. కుల సంఘాలతో పాటు, నిపుణులు, ప్రొఫెసర్లతో వరుస సమావేశాలను జరుపుతోంది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగియగానే ఇందుకు సంబంధించిన పలు అంశాలను తెలంగాణ ముఖ్యమంత్రితోనూ చర్చించి, ఒక నివేదికను సిద్ధం చేయనున్నట్టు సమాచారం. కాగా, ఆగస్టులో ప్రస్తుత బీసీ కమిషన్ పదవీకాలం ముగియనుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కమిషన్‌నే కొనసాగిస్తుందా, లేక కొత్త కమిషన్‌ను నియమిస్తుందా అన్నది తెలియాల్సి ఉంది

### ఒకే సారి నిర్వహిస్తే

సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు మూడు దఫాల్లో నిర్వహిస్తే.. మూడుసార్లు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. ఇప్పటికే రాష్ట్రంలో గత ఏడాది అక్టోబరు నుంచి ఇప్పటి వరకు ఏదో ఒక ఎన్నిక జరుగుతుండగా.. నెలలపాటు కోడ్ అమల్లో ఉంది. దీంతో ప్రభుత్వ పనులు ఆలస్యమవడంతో పాటు, సామాన్య జనానికి కొంత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ పరిస్థితి మళ్లీ పునరావృతం కాకూడదంటే పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఒకే సారి నిర్వహించాలన్న యోచనలో తెలంగాణప్రభుత్వం ఉంది. ఈ మూడు ఎన్నికలకు రిజర్వేషన్ల అంశం ముడిపడి ఉన్నాయని, జూన్ నుంచి ఆగస్టు వరకు సమయం ఉంటే ఈ అంశాన్ని తేల్చేసే అవకాశం ఉంటుందని సర్కారు భావిస్తోంది. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎన్నికలను నిర్వహించాలన్న ఆలోచనలోనే ముఖ్యమంత్రి. రేవంత్‌రెడ్డి ఉన్నట్టు సమాచారం. ఈ మేరకు రిజర్వేషన్ల అంశం కొలిక్కి వస్తే.. సెప్టెంబరు లేదా అక్టోబరులో మూడు ఎన్నికలతో గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల పోరు మోగనుంది.

# జై బోలో హనుమాన్ కి వైభవోపేతంగా పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు

**కాషాయమయమైన అంజన్న క్షేత్రం**
**ఓం శ్రీరామ జయ రామ**
**జై శ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణతో మారు మోగిన అంజన్న క్షేత్రం**
**లక్షలాదిగా తరలివస్తున్న దీక్ష స్వాములు భక్తులు**
**చల్లంగా చూడు మల్లొస్తాం నీ కొండకు స్వామి**

మల్యాల, జూన్ 1 (ప్రజా జ్యోతి) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారం పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవ్వేతంగా ఘనంగా ముగిశాయి.

శనివారం తెల్లవారుజామున 3 గంటలకు తిరుమంజనము మరియు ద్రావిడ ప్రబంధ పారాయణములు ఉదయం 9 గంటలకు హవనము,శ్రీస్వామి వారికి పంచామృత క్షీరాభిషేకం, సహస్రనాగవల్లి అర్చన,ఉదయం 10 గంటలకు తులసి అర్చన హోమము,మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు పూర్ణాహుతి,స్నపన, తిరుమంజనము,ఊయల సేవ,మంత్ర పుష్పము, మహానివేదన,తీర్థ ప్రసాద వినియోగము,సామూహిక భజన.సాయంత్రం 5 గంటలకు ఆరాధన సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం,సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు అమ్మవారి కుంకుమార్చన,ఓడిబియ్యము. సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు సహస్రదీపాలంకరణ సాయంత్రం 9 గంటలకు గరుడ వాహన సేవ కార్యక్రమాలతో అత్యంత వైభవ్వేతంగా ఆలయ ఆచార సాంప్రదాయాల ప్రకారం అర్చకులు వేద పండితులు నిర్వహించారు. కోరికలు తీర్చ కొంగు బంగారమైన ఆంజనేయ స్వామికి ముడుపు కట్టి భక్తితో మండల 41 రోజులు,అర్థ మండల 21 రోజులు,పావు మండల 11 రోజుల దీక్షలు తీసుకున్న స్వాములు పెద్ద హనుమాన్ జయంతి స్వామి వారిని దర్శించుకోవడానికి శుక్రవారం సాయంత్రం నుంచి కొండపైకి చేరుకోవడంతో బస చేసి శనివారం తెల్లవారుజాము నుంచే ఆంజనేయ స్వామిని దర్శించుకోవడానికి బారులు తీరడంతో ఆలయ ప్రాంగణం తో పాటు కొండంత కాషాయమయమైంది, ఓం శ్రీ రామ జయ రామ జయ జయ రామ జైశ్రీరామ్ జై హనుమాన్ అంజన్న క్షేత్రం మారుమోగింది.భక్తితో తమ శక్తి కొద్ది కొలిచి దీక్షా నియమాలు పాటించి స్వాములు భక్తులు ఆంధ్ర ప్రదేశ్,మహారాష్ట్ర,కర్ణాటక,చత్తీస్ గడ్ రాష్ట్రంలోని నలుమూలల నుంచి వేల సంఖ్యలో పాదయాత్రతో వాహనాలలో కొండపైకి చేరుకొని మాల విరమణలు స్వామి వారి దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు.పాదయాత్రలతో వచ్చే స్వాములు ఎండ తీవ్రతకు కాళ్లకు బొబ్బలు వచ్చిన తాత్కాలిక చికిత్సలతో చేతిలో హనుమాన్ కాషాయ జెండాలు పట్టుకుని అంజన్న ఆలయానికి చేరుకుంటున్నారు. ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామి,స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాహనాల పూజల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. లక్షలాది మంది స్వామివారిని దర్శించుకోవడానికి వస్తున్నారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ తెలిపారు.















